వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 21 నవంబరు, 2023

## జనసేన అధినేత హనుమకొండకు రాక



హనుమకొండ (వాయిస్ టుడే) ఈనెల 22న హన్మకొండకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రానున్నారు. బీజేపీ వరంగల్ పశ్చిమ అభ్యర్థి రావు పద్మకు మద్దతుగా ప్రచారంలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు. భారీ బహిరంగ సభకు బీజేపీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ - జనసేన కలిసి పోటీ చేస్తున్న తరుణంలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు. 22న పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయడానికి ఇటు జన సేన నాయకులు , అటు బీజేపీ నాయకులు సమాయత్తం అవుతున్నారు.

## ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన యం ఆర్ పి ఎస్...



వరంగల్ 20 నవంబర్ (వాయిస్ టుడే) యం ఆర్ పి ఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మేరకు MRPS వరంగల్ జిల్లా నాయకులు సోమవారం నాడు ఎర్ర బెల్లి ప్రదీప్ రావు ను అయన క్యాంప్ ఆఫీస్ లో కలిసి బిజెపి కీ సంపూర్ణ మద్దతు తెలియ జేయడం జరిగింది ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ దళిత బిడ్డల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న మందకృష్ణ మాదిగ వారి జీవితాన్ని దళితుల కోసం త్యాగం చేశారన్నారు. వారికి సామాజిక న్యాయం దక్కాలని ఎన్నో ఏళ్లుగా పోరాడుతూనే ఉన్నారని గుర్తు చేశారు. నాడు అంబేద్కర్, నేడు మందకృష్ణ మాదిగ ఆ గౌరవాన్ని పొందారని అన్నారు. సాక్షాత్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నా చిన్న సహోదరుడు దళిత ముద్దుబిడ్డ మందకృష్ణకు, వారి సామాజిక వర్గానికి అండగా భారతీయ జనతా పార్టీ ఉందని భరోసా ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ గురించి చేసిన ప్రకటన పట్ల యావత్ తెలంగాణ ప్రజలంతా కూడా సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఈ నియంత పాలన అంతం చేసి సమ సమాజ స్థాపన కై మనమంతా కలిసి పోరాడలేని ప్రదీప్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకుల తరపున మద్దతు తెలియజేసినందుకు గాను వారికి ప్రదీప్ రావు వారికీ తన కృతజ్ఞతలు తెలియజేశారు.



## కాంగ్రెస్ తోనే యువత అభివృద్ధి, ఓటు హస్తం తో బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలి

### తొర్రూర్ కౌన్సిలర్ రోజా ప్రభుదాస్,యువ,నాయకుడు-శ్రావణ్:

తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 20 కాంగ్రెస్ తోనే యువత అభివృద్ధి సాధ్యమని, పార్టీ అభ్యర్థు లు గెలిస్తే నే ఉపాధి అవకాశాలు దక్కు తాయని తొర్రూర్ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,యువ నాయకుడు తూనం శ్రావణ్ కుమారుడు అన్నారు.పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి గెలుపు కోరుతూ కాంగ్రెస్ యువ జన నాయకుడు తూనం శ్రావణ్ ఆధ్వర్యం లో పట్టణం లోని బొడ్రాయి వద్ద కొబ్బరి కాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రెండు వెయ్యిల మంది తో సోమవారం డివిజన్ కేంద్రం లో గడప,గడప ప్రచారం చేశారు.బస్టాండ్ కూడలి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొన సాగింది.ఇంటింటి ప్రచారం,నిర్వహించారు.ఇంటింటి కి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల కర పత్రాల ను అందజేశారు.వార్డ్ కౌన్సిలర్ రోజా,యూత్ నాయకుడు శ్రావణ్ లు మాట్లాడుతూ.,ఆరు పర్యాయాలు ఎంఎల్ఏ గా గెలిచిన దయాకర్ రావు పాలకుర్తి నియోజక వర్గాని కి చేసిన అభివృద్ధి శూన్య మన్నారు.ఝాన్సీరెడ్డి-యశస్వినిరెడ్డి లు ఆస్తులు కూడ బెట్టేందుకు రాజకీయాల లోకి రాలేదని,ప్రజా సేవ చేసేందుకే వచ్చారని స్పష్టం చేశారు.అమెరికా నుంచి వచ్చిన వాళ్లు అమెరికా కే వెళతారని గులాబీ నాయకులు దుష్ప్రచారం,చేస్తున్నారని,ఎర్రబెల్లి ఓడి పోయాక వెళ్ళేది అమెరికాకేనని స్పష్టం చేశారు.పదవి లేని సమయం లోనే ప్రజా సేవ కు వందల కోట్లు ఖర్చు చేసిన ఘనత ఝాన్సీరెడ్డి కుటుంబానిదని గుర్తు చేశారు.

ఇచ్చిన మాట కు కట్టు బడి ఉండే పార్టీ కాంగ్రెస్ అన్నారు. బిఆర్ఎస్ బూటకపు హామీ లు ఇస్తుందన్నారు.పేదల సొంత ఇంటి కల ను నెర వేర్చ లేదన్నారు.యువకులకు ఉద్యోగాలు కల్పించాల్సింది బెల్ట్ షాపులు పెంచి తాగుడు కు,బానిసల్ని,చేసిందన్నారు.కాంగ్రెస్ అధికారం లోకి రావడం ఖాయమని వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం తో పాటు ఇండ్లు కట్టు కునేందుకు ఒక్కొక్కరి కి రూ.ఐదు లక్షలు ఇవ్వనుందన్నారు.యశస్విని రెడ్డి ని గెలిపిస్తే వచ్చే జీతాన్ని సైతం ప్రజా సేవ కే వినియోగిస్తారన్నారు.కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ స్కీం లు తప్పక అమలు అవుతాయన్నారు.కాంగ్రెస్ గెలుపు,తథ్యం,అన్నారు.

## తెలంగాణ అమరుల ఆశయాలకు వ్యతి రేకంగా పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ



తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 20: తొర్రూర్ మండలం లోని చర్లపాలెం గ్రామాని కి చెందిన డా.ధర్మారపు నాగన్న తొర్రూర్ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి పదవి కి తన యొక్క ప్రాథమిక సభ్యత్వాని కి రాజీనామా చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,బిఆర్ఎస్ పార్టీ లో గ్రామ మండల స్థాయిల లో పార్టీ బల పరిచిన వార్డు సర్పంచ్ ఎంఎల్ఏ గెలిపించడం లో తన వంతు పాత్ర ఉందని,మండల నాయకుల కు తెలిసిన విషయమే 2014 లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమర వీరుల కుటుంబాల ను, విద్యార్థి ఉద్యమ కారుల ను ముఖ్యం గా నిరుద్యోగుల ను దళితుల ను కార్మికుల ను మేధావుల ను పూర్తి గా అణచి వేయడం వేయడం జరిగింది.ముఖ్యం గా టిఎస్ పిఎస్ ఉద్యోగ నియమాకం లో ప్రభుత్వం పూర్తి గా వైఫల్యం దీని వలన నల్లబ్బై లక్షల మంది నిరుద్యోగులు జీవితాలు నాశన మాయ అన్నారు.తెలంగాణ జాతి పిత ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచన ఆశయాల ను తెలంగాణ ప్రభుత్వం పూర్తి గా విస్మరించింది అదే ప్రొ. జయశంకర్ సార్ బ్రతికుంటే ఉండ గానే ఆత్మ హత్య చేసుకునే వారేమో అని తెలియ చేశారు .

# కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటా!

### సంఘాల నాయకులు సంఘటితంగా పనిచేయాలి

### భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆత్మీయ సమ్మేళనంలో చీఫ్ విప్ దాస్యం



హనుమకొండ (వాయిస్ టుడే): హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.ఒకరి కోసం అందరం అందరికోసం ఒకరు అనే నినాదంతో సంఘాలు సంఘటితంగా పనిచేయాలని అన్నారు. కార్మికుల కోసం కార్మిక దినోత్సవాన్ని ఒకరోజు జరుపుకుంటే మన దగ్గర కార్మిక మసోత్సవం పేరుతో నెల రోజులు జరుపుకున్న ఘనత వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి దక్కిందన్నారు. కార్మిక మాసోత్సవంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి కార్మికులందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అందులో భాగంగా 11 మందికి క్యాన్సర్ బారిన పడితే అందులో 9 మందికి చికిత్స పొంది క్యూర్ అయ్యారని తెలిపారు. కార్మికులందరూ ఆర్థికంగా ఆరోగ్యపరంగా చితికిపోయారని వారిని ఆరోగ్యంగా ఉన్నత స్థానానికి తీసుకురావడానికి వారిని వైద్య పరంగా ఆరోగ్యపరంగా నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ఎంతగానో కృషి చేశానన్నారు. మట్టి పని చేసే కార్మికుల కొడుకులు మట్టి పని చేయకుండా ఉండేందుకు ఎన్నో కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు. అందులో కార్మికుల పిల్లల్లో 11 మంది మెడిసిన్ సీట్లు, 20 కి పైగా ఐఐటీ సీట్లు సాధించారని అన్నారు.వారికి ఆర్థిక సహాయం కూడా అందించానని తెలిపారు.

పశ్చిమ నియోజకవర్గంలో 23 వేల మందికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించాలని, అందులో 5300 వరకు క్లేయిమ్ చేయించానని, మొత్తం రూ.43 కోట్ల 25 లక్షలు ఫండింగ్ వచ్చిందని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం కోసం 2000 గజాలలో స్థలం ఏర్పాటు చేశామని,నిర్మాణానికి కూడా రూ.2 కోట్ల కేటాయించానని తెలిపారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని,మోసపోతే గోసపడతారని అన్నారు.కరోనా కష్ట సమయంలో 46 వేల కుటుంబాలకు నిత్యవసర వస్తువులు ఇచ్చి ఆదుకున్నానని తెలిపారు. వరదలు వచ్చినప్పుడు కూడా మీకు అండగా ఉన్నానని తెలిపారు. నిర్మించబోయే కార్మిక భవనంలో స్కిల్ డెవలప్మెంట్ నైపుణ్యంతో శిక్షణను ఇచ్చి మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ తో పాటు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. ఇప్పటికే స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రాష్ట్రంలో 8,16,000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందరూ ఒక్కొక్క కేసీఆర్,ఒక్కొక్క వినయ్ భాస్కర్ ల ఈ పది రోజులు పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మీ అందరి సహకారంతో గెలిచిన తర్వాత ఐదేళ్లపాటు మీకు సేవకుడిగా పనిచేస్తానని అన్నారు.కెసిఆర్ భరోసా ద్వారా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం తయారై దేశానికే రోల్ మోడల్ అయిందని తెలిపారు.కార్మిక సంఘం అంతా కూడా వినయ్ భాస్కర్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఎండి సాదిక్,టౌన్ అధ్యక్షుడు సిరికొండ బిక్షపతి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఏంజాల మల్లేశం,గుంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, జిల్లా నాయకులు శివకుమార్, రా జు, నారాయణగిరి రాజు, రమేష్, కృష్ణయ్య, జాక్సన్, కొండయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఘుపతి రెడ్డి, రాజయ్య,రఫీ, సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## యశస్వినిరెడ్డి గెలిపుకై గడప, గడపకు ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 20బీ తొర్రూర్ మండలం వెలికట్టే గ్రామము లో కాంగ్రెస్ నాయకులు భారత కమ్యూనిస్టు పార్టీ బల పరిచిన కాంగ్రెస్ అభ్యర్థి హనుమాండ్ల యశస్వినిరెడ్డి-ఝాన్సీరెడ్డి ల గెలుపు కై గడప,గడప కు ప్రచార కార్యక్రమం ఉత్సాహం తో కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది వెలికట్ట కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు ప్రతి కంఠ దేవేందర్ రాజ్ ఆధ్వర్యం లో యశస్వినిరెడ్డి గెలుపు కోసం రెండవ రోజు గడప,గడప కు ప్రచార కార్యక్రమం చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్ట్ ను అదే విధంగా ఆరు గ్యారంటీల ను వివరిస్తూ యశస్వినిరెడ్డి గెలుపు తత్యమని గెలుపు కోసం పని చేస్తున్న ప్రతి కార్య కర్త ను కంటి కి రెప్ప లా కాపాడు కుంటుందని యశస్విని రెడ్డి గెలుపు కోసం సైనికులా పని చేయాలని ఆరు గ్యారెంటీ లు బడుగు బలహీన వర్గాల ను దృష్టి లో ఉంచు కొని ప్రవేశ పెట్టడం జరిగింది దీనివల్ల పేద మధ్య తరగతి ప్రజలకు లాభం జరుగు తుందని అందరు కష్ట పడి పని చేయాలని యశస్వినిరెడ్డి గెలుపు కోసం కంకణ బదులు కావాలన్నారు కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కోమల దామోదర్ రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి,బందు.మహేందర్,కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు,దీకొండ.శ్రీనివాస్,గ్రామ,ఉప,సర్పంచ్,దీకొండ.యాకన్న, ప్రచార కమిటీ బాధ్యులు దీకొండ సంపత్,సీనియర్ నాయకులు చామకూరి సోమయ్య,భోగ ఈశ్వరయ్య, అనంతపురం వెంకన్నగౌడ్, బంధు.వెంకన్న,సంజీవ,మల్లేష్,వార్డ్ సభ్యులు యూత్ నాయకులు వీరమనేని రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మాపురములో గడప, గడపకు బిఆర్ఎస్



తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 20: పాలకుర్తి నియోజక వర్గం బిఆర్ఎస్ ఎంఎల్ఏ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని సోమవారం మండలం లోని అమ్మాపురము గ్రామము లో సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపిటిసి-1 డి ఉప్పలయ్య, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డిల ఆధ్వర్యం లో ఇంటింటికి తిరుగుతూ.,ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామము లోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,రైతుల సంక్షేమమే ధ్యేయం గా కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతు భీమా,రైతు బంధు పథకాలు దేశం లో ఏ రాష్ట్రం లో ప్రవేశ పెట్ట లేదని గుర్తు చేశారు.కల్యాణలక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు పేదింటి ఆడ బిడ్డల పెండ్లిల కు అండ గా నిలిచాయని,వృద్ధులు, వితంతువులు,వికలాంగుల కు ఇచ్చే పెన్షన్ లను పెంచిన కెసిఆర్ కు ప్రజలంత అండ గా నిలవాలని కోరారు.కార్యక్రమం లో వార్డు సభ్యుడు గద్దల శ్రీకాంత్,మాజీ ఎంపిటిసి కొత్తూరు బ్రహ్మయ్య,యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, నాయకులు తీగల సంజీవరెడ్డి, యాసారపు వెంకటేశ్వర్లు, గూడెల్లి ఎల్లయ్య,పాక యాకయ్య,మార్క శ్రీనివాస్, పాక యాకయ్య,మెరుగు భాస్కర్,గట్టు నవీన్ గౌడ్,మేడిగ వెంకటేశ్వర్లు, డొనుక.యాకస్వామి, రాంబాబు, కొత్తూరు.రాజు, డి.సైదులు,బొమ్మెర. భాష, జి.బాబు, తదితరులు,పాల్గొన్నారు.

## ముదిరాజుల ఆత్మ బంధువు సిఎంకెసిఆర్

### పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి,రాష్ట్ర మంత్రి దయాకర్ రావు



తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 20:ముదిరాజ్ సామాజిక వర్గాని కి బిఆర్ఎస్ ప్రభుత్వం అండ గా నిలిచిందని,సిఎం కెసిఆర్ సహకారం తో భవిష్యత్ లోను మరింత అభివృద్ధి కి బిఆర్ఎస్ కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.సోమవారం పట్టణ కేంద్రం లోని ఎల్ వైఆర్ గార్డెన్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యం లో ముదిరాజు ల ఆత్మీయ సమ్మేళనం,నిర్వహించారు.ముఖ్య అతిథులు గా పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి,రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ బండా ప్రకాష్ లు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహా సభ మండల అధ్యక్షుడు కొత్తూరు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మేళనం లో దయాకర్ రావు మాట్లాడుతూ.,తెలంగాణ లో మత్స్య కారుల సంఘం లో నాలుగున్నర లక్షల మంది కి సభ్యత్వం నమోదైందని,రెండు లక్షల మంది కి సభ్యత్వం ఇప్పించే అవకాశం ఉందన్నారు.ఆ ప్రక్రియ కూడ పూర్తి చేస్తాన్నారు.ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ గా బండ ప్రకాశ్ కు సిఎం కెసిఆర్ అవకాశం కల్పించారని, ముదిరాజ్‌ల కు తెలంగాణ ప్రభుత్వం తగిన గౌరవాన్ని ఇస్తున్నదని తెలిపారు.

అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందిస్తున్న బిఆర్ఎస్ సర్కార్ వైపే ముదిరాజ్ లు ఉన్నారని, సిఎం కెసిఆర్ పాలన ను మరో సారి కోరుకుంటున్నారన్నారు. విపక్షాల మాటలు నమ్మి ఆగం కావద్దని ఆలోచించి ఓటు వేయాలని కోరారు.పాలకుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల లో అగ్రగామి గా,నిలిపానని,ఎన్నికల లో విపక్షా ల అభ్యర్థు ల కు డిపాజిట్ రాకుండా చేయాలని కోరారు.ఈ సందర్భం గా బండా ప్రకాశ్ మాట్లాడుతూ., ముదిరాజ్ లు రాజకీయం గా ఎదిగే దిశ గా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ముదిరాజ్ ల ఆత్మ గౌరవాన్ని పెంచే విధం గా సొసైటీ లు, మత్స్య శాఖల ద్వారా అధికారాన్ని కట్ట బెట్టినట్టు పేర్కొన్నారు.హైదరాబాద్ లోని కోకాపేట లో ఐదు ఎకరాల లో ముదిరాజ్ భవన్ నిర్మాణాన్ని చేపట్టడం,జరిగిందన్నారు.స్వాతంత్ర్యానంతరం ఏ ఒక్క ముఖ్యమంత్రి ముదిరాజ్‌లను పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యమ నేత కెసిఆర్ సిఎం అయ్యాక ముదిరాజ్ ల అభ్యున్నతి కి విశేషం గా కృషి చేశారని కొని యాడారు.మిషన్ కాకతీయ ద్వార చెరువు లు,కుంటలు నింపి,ఉచితం,గా,రొయ్యలు,చేపల ను వదిలి మత్స్యకారులందరినీ ఆదుకున్నారని తెలిపారు. ముదిరాజులు ఒక్క సారి మాట ఇస్తే తప్పరని,ఎర్రబెల్లి దయాకర్ రావు ను భారీ మెజారిటీ తో గెలిపించేందుకు ముది రాజులు సహకారం అందిస్తారని,తెలిపారు.కార్యక్రమం లో ముదిరాజ్ మహా సభ పాలకుర్తి కన్వీనర్ చిక్కుడు రాములు,అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య,మహాసభ వరంగల్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య,యూత్ నాయకులు శోభన్, కార్యదర్శులు గంధం చంద్ర మూర్తి,సాధు రాములు, దేవరుప్పుల మండల అధ్యక్షుడు,సోమశేఖర్,రాయపర్తి మండల అధ్యక్షుడు కాశీనాదం,పెద్దవంగర,మండల అధ్యక్షుడు దయాకర్,కొడకండ్ల మండల,అధ్యక్షుడు,సురేష్,తదితరులు,పాల్గొన్నారు.

## కోతకు వచ్చిన వరి నీరు పాలు

### లబోదిబోమంటున్న అన్నదాతలు.. అధికారుల నిర్లక్ష్యమే అంటున్న రైతులు



మునగాల నవంబర్ 20 (వాయిస్ టుడే ) మునగాల శివారులో సాగర్ ఎడమ కాలువ 113 కిలోమీటర్ వద్ద ఉన్న ఎస్కేప్ గేటు సోమవారం ఊడి పోయింది. గేటు కొట్టుక పోవడంతో ఎస్కేప్ ద్వారా వరద నీరు భారీ ఎత్తున పంట పొలాలకు చేరుతుంది. దీంతో కోతకు వచ్చిన వరి పొలాలు మునుగుతున్నాయని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరు పంట పొలాలకు చేరుతున్న విషయం గమనించిన రైతులు సామాజిక మాధ్యమాల ద్వారా అధికారులు దృష్టికి రైతులు తీసుకెళ్లారు.